జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 12-11-2025


## లిఫ్ట్ బావిలో పడి
# కూలీ మృతి

**- రామకృష్ణ కడసారి ఊపిరి లిఫ్ట్ బావిలోనే**



బీర్ పూర్, నవంబర్11, (ప్రజాజ్యోతి): రోజు కూలీ చేసుకుంటూ బతుకుదెరువు కోసం బయలుదేరిన రామకృష్ణ తిరిగి ఇంటికి చేరలేదు. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా కలికివాయ బిట్రగుంట గ్రామానికి చెందిన మానికల రామకృష్ణ (52), యానాదుల వర్గానికి చెందిన కూలీ మరియు మరి కొంతమంది కలిసి బీర్ పూర్ మండలంలోని చిన్న కొల్వాయి గ్రామ శివారులోని కొల్వాయి%-%ఆరెపెల్లి లిఫ్ట్ వద్ద ఇసుక పూడిక పనుల కోసం గత 15 రోజులుగా అక్కడే కష్టపడి పనిచేస్తున్నాడు. అయితే శనివారం రాత్రి ప్రమాదవశాత్తూ లిఫ్ట్ బావిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.లిఫ్ట్ ఏఈ కాపీరపు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీర్ పూర్ ఎస్సై ఎస్. రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాలికల్లో ధైర్యం, భరోసా నింపేందుకే
# స్నేహిత కార్యక్రమం
## కలెక్టర్ పమేలా సత్పతి

గంగాధర నవంబర్ 11(ప్రజాజ్యోతి):

బాలికల్లో ధైర్యం, భరోసా నింపేందుకే స్నేహిత కార్యక్రమం, మహిళలకు ఆరోగ్యం పై అవగాహన పెంచేందుకే శుక్రవారం సభకు శ్రీకారం చుట్టినట్లు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నేహిత-2 అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు
- ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే శుక్రవారం సభ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

మిగతా 5లో...

# విస్తరిస్తున్న అక్రమ
# మద్యం వ్యాపారం

**– ప్రమాదంలో పేదల ఆరోగ్యం- అధికారులు కళ్లెం ఎక్కడ**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):

పెద్దపల్లి జిల్లాలో అక్రమ మద్యం వ్యాపారం మళ్లీ విజృంభిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది వ్యక్తులు చవక ధరలకు దేశీ మద్యం తయారుచేసివిక్రయిస్తూప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు.అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసినా, కొద్ది రోజులకే వ్యాపారం తిరిగి మొదలవుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.మంథని, రామగుండం, ధర్మారం, పెద్దపల్లి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రహస్యంగా మద్యం తయారీ జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. పాడైన ఇళ్లు, గోదాములు, కొండ ప్రాంతాలు ఈ అక్రమ వ్యాపారానికి కేంద్రాలుగా మారాయి.చవకగా దొరుకుతోందనే కారణంతో కూలీ వర్గం ఎక్కువగా వినియోగిస్తోంది.అక్రమ మద్యం కారణంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

మిగతా 6లో...

## ఆడపిల్లలకు సమస్య ఉంటే దైర్యంగా 1098 కు ఫోన్ చేయండి



**గంగాధర నవంబర్ 11(ప్రజాజ్యోతి):**
గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలోని మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల పాఠశాలలో మంగళవారం స్నేహిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు పాఠశాలలో స్నేహిత అవగాహన కార్యక్రమనికి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి హాజరై స్నేహిత కార్యక్రమం యొక్క ఉద్దేశం, బాలల హక్కులు, ఆడపిల్లలకు సంబందించిన చట్టాలు తదితర అంశాల గురించి అవగాహన కలిపించారు. ఆడపిల్లలకు సమస్య ఉంటే దైర్యంగా 1098 కు ఫోన్ చేయాలని బాలికలకు సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రెండ్ల కళింగ శేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, సఖి సెంటర్ అడ్మిన్ లక్ష్మి, మెడికల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ సృజన దేవి, టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా త్రాగునీరు పట్టించుకోని సంబంధిత అధికారులు

**కరీంనగర్, టౌన్ నవంబర్ 11:** ప్రజా జ్యోతిఃకరీంనగర్ పట్టణంలోని



కమాన్ చౌరస్తా నుండి బస్టాండ్ దారి మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై త్రాగునీటి పైపు లీక్ కావడంతో నగరవాసులు అసహనానికి గురవుతున్నారు. గత కొన్ని రోజులుగా పైపులో త్రాగు నీరు వృథాగా పొర్లుతుండడంతో రోడ్డు అంతా పోయి కావడంతో ఆ ప్రాంతంలో పాదచారులు, ాహనదారులుఇబ్బందులుఎదుర్కొంటున్నారు. స్థానికులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులు కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు సమస్యకు పరిష్కారం కనిపించలేదని వారు ఆరోపిస్తున్నారు. వేయి కోట్లు ఖర్చు చేసి సరఫరా చేస్తున్న త్రాగునీరు ఇలా రోడ్డుపైకి రావడం బాధాకరమని ప్రజలు మండిపడుతున్నారు.నగరంలో నీటి సమస్య ఇప్పటికే తీవ్రంగా ఉండగా అమూల్యమైన త్రాగునీరు ఇలా వృథా కావడం అధికారులు తక్షణమే గమనించి మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బాలికల ప్రాథమిక పాఠశాల లో వైద్య శిబిరం

**జమ్మికుంట,నవంబర్11 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట బాలికల ప్రాథమిక పాఠశాలలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దగ్గు జలుబు చిన్న చిన్న సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ వరుణ మాట్లాడుతూ... వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ చికెన్ గున్య, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ వ్యాధుల నివారణ చర్యలు విద్యార్థులకు సూచించినారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ హేమలత, డాక్టర్ మహెూన్నత పటేల్, సూపర్వైజర్ అరుణ, ఏఎన్ఎం రజిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్- 11:**
విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్పేర్కొన్నారు.పేదరికంవిద్యతోమాత్రమే దూరమవుతుందని



భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 77 మందికి జరిమానాలు

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త**

**-సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 11 (ప్రజా జ్యోతి ):**
సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు మంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 77 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.-1.03 కి ఒక్కొక్కరికి 6000/- రూపాయలు జరిమానా.-2.25 మందికి ఒక్కోక్కరికి 5000/- రూపాయల జరిమాన.-3.ఇద్దరికి ఒక్కొక్కరికి 1500/- రూపాయల జరిమన.-4.47 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి




వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్- 11:**
గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా యూనియన్ బ్యాంక్ (%=ాజు×%)వారి ఆధ్వర్యంలో రంగంపల్లి లో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి సంస్థ ద్వారా వివిధ కోర్సులలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా వారిని



వ్యవస్థాపకులుగా, స్వయం ఉపాధి పొందేవారిగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ లక్ష్యం అని తెలిపారు టైలరింగ్ ,మగ్గం వర్క్ మొదలగు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణను అందిస్తున్నామని ఆసక్తి ఉన్న యువకులు దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, రీసెట్ డైరెక్టర్ రాకేష్ ,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉచిత నేత్ర వైద్య శిబిరం

**-లయన్స్ సేవలు అద్భుతం - తహసిల్దార్ ఉదయ్ కుమార్**

**-నేత్ర దానం మహా పుణ్యం - ప్రోగ్రాం చైర్మన్ తన్నీరు రాజేందర్**




**ధర్మారం:నవంబర్11(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం నాడు ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇప్ప మల్లేష్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్,డిస్టిక్ పిఆర్ఓ లయన్ తన్నీరు రాజేందర్ నిర్వహణలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ధర్మారం తహసిల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, మండల వైద్యాధికారి నార్ల అనుదీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రేకుర్తి లయన్ కంటి ఆసుపత్రి నుండి హాజరైన టెక్నీషియన్ ప్రభాకర్ ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ల నిమిత్తం రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం లయన్స్ క్లబ్ సేవలు అద్భుతమనీ అన్నారు.గత 10 ఏళ్లలో సుమారు 20 క్యాంపులు నిర్వహించి 1000 మందికి ఉచితంగా నేత్ర దానము కల్పించిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.భవిష్యత్తులో ఈ సేవలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ...లయన్స్ ఇంటర్నేషనల్ లాంటి గొప్ప సంస్థ ద్వారా ఉచిత నేత్రదాన శిబిరాలు నిర్వహించడం సంతోషకరమనీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల విస్తరించి ఎందరో అభాగ్యులకు అన్ని రకాల సేవలు అందిస్తూ నేత్రదానం లాంటి గొప్ప సేవ కార్యక్రమాలను అందిస్తున్న లయన్స్ సంస్థను కొనియాడారు. ఈ సందర్భంగా ధర్మారం లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. మండల వైద్యాధికారి నార్ల అనుదీప్ మాట్లాడుతూ ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. వైద్యపరంగా ఇలాంటి శిబిరాలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. ప్రోగ్రాం చైర్మన్, డిస్టిక్ సెక్రటరీ, వీఆర్వో లయన్ తన్నీరు రాజేందర్ మాట్లాడుతూ 1988 సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన ప్రారంభమైన రేకుర్తి కంటి ఆసుపత్రి ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 20 వేల 864 ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరిగిందని అన్నారు.8 లక్షల 42 వేల 216 మందికి ఓపి సేవలు అందించామని, 9213 గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి మారుమూల గ్రామాలకు సేవలు విస్తరించామని అన్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ నేతృతంలో ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ జిల్లాలోని 2 లక్షల 15 వేల 192 మందికి ఉచితంగా, అతి తక్కువ ధరలో ఆపరేషన్లు చేయడం ప్రపంచంలోనే రికార్డు సాధించిందని తన్నీరు రాజేందర్ చెప్పారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇప్ప మల్లేష్ మాట్లాడుతూ గడిచిన దశబ్ద కాలంలో ధర్మారం లయన్స్ క్లబ్ ద్వారా పెద్ద ఎత్తున నేత్రదాన కార్యక్రమాలు, సేవ కార్యక్రమాలు నిర్వహించమని చెప్పారు. నిరుపేదలకు ధర్మారం లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇప్ప మల్లేష్, ప్రోగ్రాం చైర్మన్, డిస్టిక్ పిఆర్ఓ తన్నీరు రాజేందర్, డిస్టిక్ అడ్మిన్ సామ ఎల్లారెడ్డి, జోన్ చైర్ పర్సన్ పుచ్చకాయల మునిందర్ రెడ్డి,కార్యదర్శి భూత గడ్డ రవి,కోశాధికారి మిట్టపల్లి చంద్రకాంతరెడ్డి, ధర్మారం కార్యదర్శి రవి,రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్,రీజియన్ సెక్రటరీ తలమక్కి రవీందర్ శెట్టి,వైస్ ప్రెసిడెంట్ నాడెం శ్రీనివాస్, సభ్యులు చింతపండు నర్సింగం,భూదారపు మహేందర్,ఎండి ముజాహిద్, కడారి కుమార్,ఈదుల శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవోలు రోజు సమీక్ష చేయాలి

**-ఎంపీడీఓలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 11( ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లాలోని జడ్పీ సీఈవో, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, పీడీ హౌసింగ్ తో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు ఉంటే తహసీల్దార్లతో ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడాలని ఆదేశించారు. తమ పరిధిలోని రీచ్ ల నుంచి ఇసుక తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై రోజు టెలీ కాన్ఫరెన్స్ చేయాలని సూచించారు. పీడీ హౌసింగ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తమ మండలాల్లో ఇండ్లనిర్మాణాలపురోగతి పరిశీలించాలని ఆదేశించారు.హౌసింగ్, ఇతర అధికారులు తమ పరిధిలో ఇండ్ల ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలని, పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేం దుకు సిద్ధం చేయాలని సూచించారు. త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.

# సదిశ ఫౌండేషన్ లో సీటు సాధించిన జోషిత



**ధర్మారం,నవంబర్11(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నందిమేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏంపల్లి జోషిత, సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి సీటును సాధించింది తన కృషి, క్రమశిక్షణ, గణితంపై ఉన్న ఆసక్తితో ఈ విజయాన్ని సాధించిన జోషిత, ప్రైవేటు విద్యా సంస్థలో ఇంటర్మీడియట్ చదివేందుకు ఉచిత సీటును పొందింది.ఈ సందర్భంగా విద్యార్థినిని అధ్యాపకులు అర్పిత రెడ్డి, అనురాధ,జమున, వసంత,రజిత పద్మశ్రీ ,రాజ్ కుమార్, దేవరాజ్, మహేందర్, నాగయ్య,శ్రీధర్ రెడ్డి, రాజ్యలక్ష్మి , తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు,సదిశ ఫౌండేషన్ ప్రతినిధులు జోషితకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బేకరీని తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



**జమ్మికుంట, నవంబర్11 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో రాయల్ బేకరీలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి మాట్లాడుతూ... బేకరీలో కాలం చెల్లిన క్రీమ్స్ వాడుతున్నారని, రాయల్ బేకరీ వారు బేకరీ కే పర్మిషన్ తీసుకున్నారు. మ్యాను ఫ్యాక్చరింగ్ లైసెన్స్ తీసుకోకుండా అపరిశుభ్ర పరిసరాల్లో కేక్స్ తయారు చేస్తున్నారని వారికి నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. టెస్టింగ్ కోసం కేకు ల్యాబ్ పంపించినట్లు తెలిపారు.

# మైనారిటీ పాఠశాలలో ఘనంగా మైనారిటీ వెల్ఫేర్ డే



**జమ్మికుంట, నవంబర్ 11( ప్రజాజ్యోతి ):** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల జమ్మికుంట లో మంగళవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే ను ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ నాధియా ఫర్నాజ్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వివిధ పోటీ పరీక్షలలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు వివిధ పాటలకు చేసిన ముఖ్య ప్రదర్శన అతిథులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఖురేషి మజీద్ అధ్యక్షులు ఎండి జాకీర్, ముఫ్తి మాసూం సహాబ్, ఎండి చాంద్, జయభారతి స్కూల్ కరస్పాండెంట్ ప్రతాప్ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కనగర్తిలో వీధికుక్కల భీభత్సం ఇద్దరికి తీవ్ర గాయాలు



**కోనరావుపేట:నవంబర్.10(ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో వీధికుక్కల దాడిలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ద్యావనపెల్లి కౌసల్య లింగంపల్లి దేవయ్య అనే ఇద్దరిపై వీధికుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ?ఈ ఊహించని దాడిలో కౌసల్య, దేవయ్యలకుతీవ్రగాయాలయ్యాయి.వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు.?కనగర్తిలో వీధికుక్కల బెడద తీవ్రంగా ఉందని, ఇటీవల కాలంలో పలువురిపై దాడులు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు ప్రభుత్వ పాఠశాలలో స్నేహిత కార్యక్రమం




**జమ్మికుంట,నవంబర్11 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, హక్కులపై అవగాహన కల్పించని అన్నారు. విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలన్నారు. మండల విద్యాధికారి రాములు నాయక్, మెడికల్ ఆఫీసర్ మధు పాల్గొన్నారు. ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని తెలిపారు.ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల రక్షణ పట్ల తల్లిదండ్రుల కన్నా ఎక్కువ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మానవీయ కోణంలో వ్యవహరించాలనితెలిపారు.ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయుడు బి సురేష్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి,సాయి అపూర్వ ఐసిడిఎస్ సూపర్వైజర్, తేజస్వి డిసిపియు కౌన్సిలర్, కొమురయ్య ఏపిఎం పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనారిటీ డే

**- హాజరైన డీఎండబ్ల్యూఓ ఎంఎస్ భారతి**




**వేములవాడ, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మంగళవారం మైనారిటీ డే, మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా మైనారిటీ అధికారి ఎమ్మెస్ భారతి హాజరయ్యారు. విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, పోటీలలో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉర్దూడే సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయులు ఉస్మాన్ షా ఖాన్, రేహానా బేగంకు డీఎండబ్ల్యూవో చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో మైనారిటీ మినిస్టర్ అజారుద్దీన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు అందుకున్న వేములవాడ మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీనారాయణకి డీఎండబ్ల్యూఓ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం డిఎండబ్ల్యుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ లీడర్స్ అబ్దుల్ రజాక్ మైనారిటీ జిల్లా లీడర్, సాహిద్, మైనార్టీ మీడియా లింక్ లీడర్ షబ్బీర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ నియమాలతో స్కూల్ వ్యాన్లు, టాటా ఏసీలు నడపాలి

**-మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ -వేములవాడలో స్పెషల్ డ్రైవ్**



**వేములవాడ, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):** రవాణా శాఖ నియమాల మేరకు స్కూల్ వ్యాన్లు, టాటా ఏసీలు నడపాలని మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్ యాజమాన్యంకుసూచించారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పన్నులు చెల్లించని, ఫిట్నెస్ లేని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు.ఆయన మాట్లాడుతూ జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. పిల్లల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునినిబంధనలు ఉల్లంఘించే వాహనాలను ప్రోత్సహించవద్దని, నిబంధనలు పాటించే వాహనాల ద్వారానే విద్యార్థులను పాఠశాలలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఎంఎంవిఐ పృధ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.


# లయన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడం జరిగినది



**కరీంనగర్ టౌన్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ పరిధిలోని బొమ్మకల్ లో మంగళవారం ఉదయం 8 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఎంజేఫ్ ఆధ్వర్యంలో బొమ్మకల్ గ్రామంలో హిందూ వాహిని జండా గద్ద వద్ద డయాబెటిస్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగినది. సుమారు 40 మందుకి పైగా పరీక్షలు చేయగా నిర్ధారణ 6 గురు మందికి జరిగింది తగు పరీక్షలు చేసుకోవాలని మరియు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో లయన్ పురమల్ల శ్రీనివాస్, లయన్ బట్టు రాజేందర్, లయన్ చింతల కిషన్ పటేల్, లయన్ కామిరెడ్డి నరసింహారెడ్డి, లయన్ బోద ప్రసాద్ లయన్ అసిరి సుమన్, లయన్ కాల్వ రామచంద్రం, లయన్ తాటి పూర్ణచందర్, క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

**రామగుండం ఎం ఈ ఓ మల్లేష్**



**గోదావరిఖని , నవంబర్ 11(ప్రజా జ్యోతి):** కేంద్ర తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం విద్యా శాఖకు చేసిన సేవలు చిరస్మరణీయమని రామగుండం ఎం ఈ ఓ జింకా మల్లేశం అన్నారు.సోమవారం గోదావరిఖని గంగానగర్ ఉర్దూ మీడియం యూపిపిఎస్సి పాఠశాలలో ఘనంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవం,జాతియ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పూర్వప్రాథమికపాఠశాలను,పరేడ్‌బ్యాండ్‌లను ప్రారంభించారు.అనంతరం మల్లేష్ మాట్లాడుతూ మౌలానా జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని,మహ్మద్ ఇక్బాల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వారు విద్యా వ్యాప్తికి,ఉర్దూ భాషాభివృద్ధికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తు లో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.విద్యా ప్రాముఖ్యత పై విద్యార్థులు నిర్వహించిన ప్రసంగాలు,పాటలు,నాటికలుఅలరించాయి.పాఠశాలప్రధానోపాధ్యాయులు నిఖత్ ఫాతిమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పారుపల్లి రాజలింగం,యస్.ఎం.సి చైర్మన్ సద్దాం హుస్సేన్,ఎపిపిసీ చైర్మన్ పరిపూర్ణ,నీలిమ,స్కౌట్స్,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టీచర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్నేహిత ప్రోగ్రాం

**ఇల్లందకుంట,నవంబర్11 ( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్నేహిత ప్రోగ్రాం నిర్వహించినట్లు



ఇల్లందకుంట ఎంపీడీఓ రాజేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలంలోని మాల్యాల, రాచపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్నేహిత కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, హక్కులపై అవగాహన కల్పించని అన్నారు. విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలన్నారు. మండల విద్యాధికారి రాములు నాయక్, మెడికల్ ఆఫీసర్ మధు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో ఒకినావా విద్యార్థులకు పతకాలు

**వేములవాడ, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సిఎస్కెఐ ఫౌండర్ ఇ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లుఫౌండర్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఓపెన్ కుమ్మితే విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించినట్లు తెలిపారు. కుమితే విభాగాలలో నాంపల్లి రిశ్వన్ బంగారం, బొడిగె క్రాంతి కుమార్ బి భవ్యష్, సరస్వతి, సిహెచ్ సూర్య జయచంద్ర, ఎల్ రానా విరాట్, వెండి పతకాలు, సిద్దు, బి దీవెన్స్ జి విగ్నయ్య, జి వేదనశీ, పి కార్తీక్, ఎన్ సన్మయ కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఒకినవా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్లు మొండయ్య, సంపత్ కుమార్, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, లింగయ్య, లింగయ్య టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనకరపు రాజశేఖర్, ఎం తిరుపతి, లోలోపు రాజులు అభినందించారు.



# బాలికల్లో ధైర్యం, భరోసా నింపేందుకే స్నేహిత కార్యక్రమం: కలెక్టర్ పమేలా సత్పతి





- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు
- ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే శుక్రవారం సభ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**గంగాధర నవంబర్ 11(ప్రజాజ్యోతి):**
బాలికల్లో ధైర్యం, భరోసా నింపేందుకే స్నేహిత కార్యక్రమం, మహిళలకు ఆరోగ్యం పై అవగాహన పెంచేందుకే శుక్రవారం సభకు శ్రీకారం చుట్టినట్లు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నేహిత-2 అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల పెట్టె తాళం చెవి నోడల్ ఆఫీసర్, షీ టీం సిబ్బంది వద్ద ఉంటుందని.. విద్యార్థినులు తమకు జరిగిన ఇబ్బందులను పేపర్ పై రాసి ఇందులో వేస్తే అధికారులే విచారించి కారకులపై చర్యలు తీసుకుంటారని వివరించారు.ఎవరైనా వేధించినా, అసభ్యకరంగా ప్రవర్తించినా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100కు సమాచారం ఇవ్వాలని బాలికలకు సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించారు.తల్లిదండ్రులు సైతం పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలని.. వారితో స్నేహంగా ఉంటూ అన్ని విషయాలు తెలుసుకోవాలని సూచించారు. **ఏ బి సి ఆఫ్ లైఫ్ రైమ్ లో** : భాగస్వాములైన గర్షకుర్తి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేదికపై విలువలు తెలిపే ప్లకార్డులు ప్రదర్శించారు. లక్నోలో జాతీయస్థాయి ఉపాధ్యాయుల సదస్సులో ఈ పాటను ప్రదర్శించారు. **పరిష్కార వేదికగా శుక్రవారం సభ** : వివిధ రకాల సమస్యలకు పరిష్కార వేదికగా శుక్రవారం సభ నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు ఆరోగ్య, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, చేయించుకోవాల్సిన వైద్య పరీక్షలు, చిన్నారులకు పోషకాహారం, తదితరాంశాలు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య మహిళ కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లోసుమారు54రకాలవైద్యపరీక్షలుచేస్తున్నారని...వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యాధులు వచ్చాక ఆసుపత్రిలో చుట్టూ తిరగకుండా ముందే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.**సీడబ్ల్యూసీ చైర్మన్ ధనలక్ష్మి మాట్లాడుతూ**:అనాథలు, బాల్యవివాహాలు, సంరక్షణ కొరవడిన పిల్లల గురించి తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని అలాంటి వారి బాధ్యతలు మేము చూస్తామని పేర్కొన్నారు. **షీ టీమ్ సీఐ శ్రీలత మాట్లాడుతూ**:సోషల్ మీడియాను ప్రజా ప్రయోజనానికి మాత్రమే ఉపయోగించాలని అన్నారు. అపరిచితులతో ఎలాంటి వివరాలు పంచుకోవద్దని బాలికలకు సూచించారు. సోషల్ మీడియా కీ విద్యార్థులు దూరం గా ఉండాలి అని అన్నారు. **జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ**మహిళలు చిన్నారుల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను వివరించారు.అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విటమిన్ గార్డెన్ ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కల పెంపకం బాగుందని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులు పాల్గొన్నారు. మండల అధికారులు తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో ధమ్మని రాము, ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు, సిడిపిఓ నరసింగా రాణి తదితరులు పాల్గొన్నారు.



# సహాయం కోరడం అనేది బలహీనత కాదు

- అది మానసిక ధైర్యానికి సంకేతం
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
- పోలీసు సిబ్బందికి వ్యక్తిగత భద్రత, స్వీయ క్రమశిక్షణ, ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 11:**
పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం ప్రజా సేవలో, నేర నిరోధక కార్యక్రమాల్లో నిమగ్నమై అధిక పని ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, చెడు అలవాటు వంటి కారణాలతో కొంతమంది సిబ్బందిలో మానసిక ఆందోళన, నిస్పృహ పెరగడంతో, పోలీసు సిబ్బందిలో వ్యక్తిగత భద్రతా ప్రమాణాలు, మానసిక స్థైర్యం, స్వీయ క్రమశిక్షణ, విధి నిర్వర్తనలో ప్రవర్తనా నియమావళి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోలీస్ కమీషనర్ ప్రత్యేక చోరువతో వైద్య నిపుణులు సహాయం తో అవగాహన కార్యక్రమం సోమవారం రామగుండం కమీషనరేట్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులు హాజరై సిబ్బంది తో మాట్లాడారు..పోలీసు సిబ్బంది విధి నిర్వర్తనలో శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రశాంతత, సహనం పాటించడం, సహచరుల మధ్య పరస్పర గౌరవం, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వ్యవహారించాలన్నారు. పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలు అత్యంత అవసరమని సూచించారు.ఒత్తిడి, నిరాశ, నిస్పృహలను ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలు రాకుండా మానసిక బలాన్ని పెంపొందించే మార్గదర్శకాలు సిబ్బంది మధ్య పరస్పర సహకారం కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, సేవా స్ఫూర్తి, కుటుంబ సమతౌల్యం, మరియు వ్యక్తిగత సంతోషం మరింత మెరుగుపడుతుందని, స్వీయ క్రమశిక్షణ, ఆచరణలో సమన్వయం, వ్యక్తిగత జీవనశైలి, కుటుంబ సమతుల్యత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సలహాలు అందించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఎంవి ఐ సంతోష్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యువజన ఉత్సవాలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) నవంబర్ 11:** పెద్దపల్లి జిల్లా లోని



సిరి ఫంక్షన్ హాల్ లో జాతీయ యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు , జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం రాజశేఖర్ , జిల్లా యువజన , క్రీడా అధికారి ఏ సురేష్ లు ప్రారంభించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా ఫోక్ డాన్స్, ఫోక్ సాంగ్స్, పెయింటింగ్, సైన్స్ మేళా, పోయెట్రీ, స్టోరీ రైటింగ్ మరియు ప్రకటన లకు సంబంధించిన అంశాలపై పోటీలను నిర్వహించడం జరిగింది . ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలు ఈదునూరి శంకర్, కొండ రవి యాదవ్ యువజన నాయకులు కన్నూరి ఆంజనేయులు గార్లు వహించి పోటీలలో పాల్గొన్న వారిలో నుంచి మంచి ప్రతిభ కనబరిచిన వారిని విజేతలగా ప్రకటించారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలను సన్మానించడం జరిగింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కల్పన, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగారెడ్డి, పే అండ్ అకౌంట్ ఆఫీసర్ ప్రభాకర్ గారు, ఎస్సీ కార్పొరేషన్ ఎఇఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేతలు గా నిలిచిన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట ప్రెసిడెంట్ డాక్టర్ వేల్పుల సురేందర్ వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్‌కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 11:**
ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. సోమవారం రామగుండం కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నాకబంది నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తాలతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం





చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీలలో డీసీపీ, ఏసీపీ లు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు బాంబు స్క్వాడ్, జాగిలాల బృందం పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్-11:-** ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై కేజీబీవి , ఆదర్శ పాఠశాలలు, టి.ఆర్.ఐ.ఈ.ఎస్ హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కేజీబీవి, ఆదర్శ పాఠశాలలో 100 శాతం విద్యార్థులకు హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు మంజూరు చేసే సెలవుల వివరాలు కూడా ఆన్ లైన్ లో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఖాన్ అకాడమీ కోర్సును జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవి, ఆదర్శ పాఠశాలలో 6 నుంచి ఇంటర్ వరకు అమలు చేస్తున్నామని అన్నారు. జేఈఈ, నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యే 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు ఫిజిక్స్ వాలా యాప్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉన్నత తరగతి చదివే పిల్లలందరూ 100 శాతం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సులలో రిజిస్టర్ అవుతూ కోర్సు పూర్తి చేయాలని, పిల్లలకు సంపూర్ణంగా సబ్జెక్టు పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వారం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సు టైం టేబుల్ ఫిక్స్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని, ప్రతి ఒక్కరూ రెగ్యులర్ లాగిన్ అవుతూ కోర్సు చేసేలా చూడాలని అన్నారు. కోర్సులు సంపూర్ణంగా చేసేలా అవసరమైన మేర నెట్ కనెక్షన్ అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-11 నవంబర్ 2025 నాటికి 7890 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు**

**-చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తాం-రైతులు అనవసర ఆందోళన చెందవద్దు**

**-ధాన్యం కొనుగోలు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -11:** నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 సంబంధించి 333 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నవంబర్ 11 నాటికి 1140 మంది రైతుల నుంచి 18 కోట్ల 85 లక్షల రూపాయల విలువ గల 7890 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 7461 మెట్రిక్ టన్నులు రైస్ మిల్లులకు తరలించి, 470 మంది రైతులకు 3073 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి ఏడు కోట్ల 34 లక్షలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు 14 లక్షల 76 వేల గని బ్యాగులు పంపిణీ చేశామని , గోడౌన్ వద్ద మరో 22 లక్షల 53 వేల గని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఎక్కడ ఎటువంటి కొరత లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి కావద్దని ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రపంచ వ్యవసాయ సదస్సుకు కోనరావుపేట రైతులు

**స్థిరమైన వ్యవసాయంలో నవ సంకల్పనకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు అరుదైన గౌరవం**



**కోనరావుపేట:నవంబర్.11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతు సమాజానికి గర్వకారణమైన ఘట్టమిది! రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలానికి చెందిన ముగ్గురు రైతులు జర్మనీలో జరిగే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వ్యవసాయ సదస్సు (అగ్రికల్చర్ సమ్మిట్ 2025)లో పాల్గొనేందుకు ఆహ్వానం అందుకున్నారు. ఈ సదస్సును సుప్రసిద్ధ (ఫ్రాన్‌హోఫర్) సంస్థ నిర్వహిస్తోంది.?ఈ ప్రపంచ సదస్సులో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, సుస్థిర సాగు విధానాలలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, మార్గదర్శకులు చర్చించనున్నారు.తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించే వ్యవసాయ నవకల్పనలను ప్రోత్సహించే ఎ సి ఆర్ ఎ టి ప్రాజెక్టు ఇండియా కింద అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు ఈ ముగ్గురు రైతులు ఎంపికయ్యారు.ఎంపికైన రైతులు కాతుబండ శ్రీనివాస్ (మామిడిపెల్లి)కాటిపెల్లి వేణు (మామిడిపెల్లి)దూంపేట నాగరాజు (నాగారం)టెక్నాలజీనిఅందిపుచ్చుకుని,ఫలితాలురాబట్టి...సాంప్రదాయ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను సమన్వయం చేయడంలో పేరుగాంచిన ఈ రైతుల బృందం, శాస్త్రీయ పంట ప్రణాళిక, సమర్థవంతమైన వనరుల నిర్వహణ ద్వారా పరిమిత పెట్టుబడితో కూడా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని నిరూపించింది.?ఈ రైతులు తమ అనుభవాలను అంతర్జాతీయ వేదికపై పంచుకోవడంతో పాటు, ప్రెసిషన్ అగ్రికల్చర్, స్మార్ట్ ఇరిగేషన్, వాతావరణాన్ని తట్టుకునే సాగు పద్ధతుల వంటి ప్రపంచ పోకడలపై జ్ఞానాన్ని పొందడానికి సోమవారం రోజున జర్మనీకి బయలుదేరారు.?తెలంగాణ అగ్రిటెక్ స్ఫూర్తికి గుర్తింపు?వీరి ఎంపిక పట్ల జిల్లా వ్యవసాయ అధికారులు, తోటి రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ఈ గుర్తింపు వారి కష్టానికి దక్కిన గౌరవమే కాకుండా, తెలంగాణ యొక్క వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రపంచ పటంలో నిలబెట్టింది" అని అధికారులు తెలిపారు.

# విస్తరిస్తున్న అక్రమ మద్యం వ్యాపారం

**-ప్రమాదంలో పేదల ఆరోగ్యం-అధికారులు కళ్లెం ఎక్కడ**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లాలో అక్రమ మద్యం వ్యాపారం మళ్లీ విజృంభిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది వ్యక్తులు చవక ధరలకు దేశీ మద్యం తయారుచేసివిక్రయిస్తూప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు.అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసినా, కొద్ది రోజులకే వ్యాపారం తిరిగి మొదలవుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.మంథని, రామగుండం, ధర్మారం, పెద్దపల్లి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రహస్యంగా మద్యం తయారీ జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. పాడైన ఇళ్లు, గోదాములు, కొండ ప్రాంతాలు ఈ అక్రమ వ్యాపారానికి కేంద్రాలుగా మారాయి.చవకగా దొరుకుతోందనే కారణంతో కూలీ వర్గం ఎక్కువగా వినియోగిస్తోంది.అక్రమ మద్యం కారణంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఇటీవల రెండు గ్రామాల్లో మద్యం సేవించి ఇద్దరు వ్యక్తులు అస్వస్థతకు గురైన ఘటనలు వెలుగుచూశాయి.ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు .గత ఆరు నెలల్లో 25కిపైగా కేసులు నమోదు చేసి,3,000 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. కఠిన చర్యలు కొనసాగుతాయియని హెచ్చరించారు.మహిళా సంఘాలు ఈ వ్యాపారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.మద్యం వ్యసనం వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటే ఎక్సైజ్,పోలీస్ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, గ్రామస్థాయిలో పహారా బృందాలను ఏర్పాటు చేయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.**గత ఆరు నెలల్లో కేసుల వివరాలు:**కేసులు నమోదు చేసిన సంఖ్య: 25 స్వాధీనం చేసిన అక్రమ మద్యం: 3,000 లీటర్లు**అరెస్టయిన వ్యక్తులు: 4:**ఎక్కువగా కేసులు నమోదైన మండలాలు: మంథని,ధర్మారం, పెద్దపల్లి-రాబడి నష్టపోయిన అంచనా: ?10 లక్షలకుపైగా

# ఆటో యజమానిగుండెపోటుతో మృతి

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పుట్ట రమేష్ గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ పోషణకు చాలా ఏళ్లుగా ఆటో కొనుగోలు చేసి సొంతంగా నడుపుకుంటూ జీవన కొనసాగిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టడంతో ఆటో నడుపుకొని జీవనం జరుపుకోవడానికి రమేష్ తీవ్ర ఆర్థిక సమస్యలు అనారోగ్యం తో మంగళవారం ఉదయం రమేష్ గుండెపోటుతో మృతి చెందాడు. రమేష్ మృతి కుటుంబ సభ్యులు తీవ్రంగా రోదించారు తీవ్ర విషాదం నెలకొంది రమేష్ ఆకస్మిక మృతి గ్రామస్తులు ,ఆటో యూనియన్ సభ్యులు విచార వ్యక్తం చేశారు. పలువురు సంతాపాన్ని తెలిపారు.




# 27 మంది మందు బాబులకు జరిమానా



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలో మద్యం తాగి వాహనాలను నడిపిన 27 మందిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా సిరిసిల్ల మెజిస్ట్రేట్ జయశ్రీ మేడం జరిమానా విధించారు 16 ద్విచక్ర వాహనాలకు వెయ్యి రూపాయల చొప్పున ఒకరికి 1500 చొప్పున జరిమానా విధించారు .8 మంది ఫోర్ వీలర్ వారికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఇద్దరికి 6000 రూపాయల జరిమానా విధించారు. ఈసందర్భంగాఎస్సైరాహుల్‌రెడ్డిమాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సుల్తానాబాద్ చికెన్ సెంటర్‌లో కాంటా మిషన్ అక్రమాలు

**సుల్తానాబాద్, నవంబర్ 11: (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్‌లోని పలు చికెన్ సెంటర్‌లలో కాంటా మిషన్ (బరువు తూకంయంత్రం)అక్రమాలపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బరువు తూకం సరిగా చూపక, కస్టమర్లను మోసం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చికెన్ సెంటర్ యజమానులు తూకం మిషన్‌లలో మార్పులు చేసి, తక్కువ బరువుకు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి, అక్రమంగా పనిచేస్తున్న మిషన్‌లను స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సుమారు 1 కిలో చికెన్ కొంటె, తూకం 900 గ్రాములు కూడా ఉండడం లేదు. మిషన్‌లో లోపాలు ఉన్నాయని తెలిపారు .అధికారులు ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకుని, వినియోగదారుల డిమాండ్ చేస్తున్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 8 మందికి జరిమానా

**కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**

**కోనరావుపేట: నవంబర్.11(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలంలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఎనిమిది మందిని ఈరోజు రెండవ తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడంతో 14 వేల రూపాయల జరిమన విధించారు సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.




# చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ లో "స్నేహిత" అవగాహన

**చొప్పదండి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం "స్నేహిత" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా ఎంఈఓ మోహన్, మెడికల్ ఆఫీసర్ సురేందర్, ఏ హెచ్ టి యు సురేందర్, షీ టీం స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిని, ఏవో వంశీకృష్ణ హాజరయ్యారు. షిటీంస్వప్న మాట్లాడుతూ ఫోన్లో, బయట అపరిచిత వ్యక్తులు వేధించినప్పుడు భయపడకుండా షీటీంకు గాని, సమీపంలోని పోలీస్ స్టేషన్లో గాని ఫిర్యాదు చేయాలని అన్నారు. టాస్కోర్స్ ఎస్ఐ సురేందర్ మాట్లాడుతూ ఎవరితోనైనా వేధింపులు ఎదుర్కొన్నప్పుడు 1098, సైబర్ నేరాలకు 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ సురేందర్ గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ గురించి వివరించారు. మొబైల్ కు బానిస కాకూడదని అవగాహన కల్పించారు. ఎంఈఓ మోహన్ మాట్లాడుతూ మొబైల్ వాడకం వల్ల లాభనష్టాలు రెండు ఉన్నాయని, మంచికి మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ అధికారులు చెప్పిన విషయాలను గుర్తుంచుకొని నిజజీవితంలో విద్యార్థులందరూ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,అంగన్వాడి టీచర్లు, మెప్మా ఆర్పీలు, ఆశ వర్కర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కి ఆర్థిక సహాయం అందజేత

**-చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు**

**ముస్తాబాద్: నవంబర్11(ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గొట్టె కృష్ణయ్య గత వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కరీంనగర్ హాస్పిటల్ లో చేరి లక్షల రూపాయలు ఖర్చయిన వైద్య చికిత్స పొందుతున్న సమయంలో మరణించడం జరిగింది భార్య హారిక వీరికి ఒక కుమార్తె హరిణి 11 ఇద్దరు కుమారులు 6 అర్షవర్ధన్.4 రేవంత్ కలవారు కుటుంబ పెద్ద మరణించడంతో భార్య ముగ్గురు చిన్న పిల్లలు దిక్కు తోచని స్థితిలో కన్నీరు విలపిస్తూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సందర్భంలో గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు కొల్లూరి శంకర్ తెలుపగా ఆటో డ్రైవర్ కృష్ణయ్య కుటుంబ పెద్ద మరణించిన విషయాన్ని వారికి తెలుపగా మానవ దృక్పథంతో ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా ఉన్నామంటూ తన వంతు సహాయముగా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించడం జరిగింది మండలంలో ఎక్కడ ఎవరికి ఆపద వచ్చిన ఆర్థిక సహాయం ఏదో ఒక రకమైన సహాయం అందించడంలో చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు ముందుంటున్నారని వారి కుటుంబం ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో వంగూరి దిలీప్. కొల్లూరి నాగరాజు. . ముక్క నర్సయ్య ఎడ్ల వెంకటయ్య. సుంచు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ ప్యాక్స్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల పరిశీలన

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చకాయల ఎల్లయ్య.**

**కోనరావుపేట:నవంబర్.11(ప్రజా జ్యోతి):**

కోనరావుపేట గ్రామాల ఐకేపీ ఫ్యాక్స్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ ఆదేశాలతో కోనరావుపేట మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పరిశీలించారు.వడ్ల కొనుగోలు ఎలా జరుగుతున్నయాని ఎపిఎం సరస్వతి ని అడిగి తెలుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలనీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడలని అన్నారు. రైస్ మిల్లర్లు లారీలు వ్యాన్లను వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు రైతులు అధైర్య పడవద్దని తేమశాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తామన్నారు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో కళ్ళం లోని వడ్లను తూకం వేసి బస్తాలను వెంటనే తరలిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మందల లింబయ్య , మ్యాకల ప్రభాకర్ రెడ్డి , ససాల మల్లారెడ్డి , వెంగళ వెంకన్న , గోట్టిపర్తి లత రామచంద్రం ,సీసీ రాంచందర్ రెడ్డి , ఇప్పరవి , సెంటర్ ఇంచార్జులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మానకొండూర్ నియోజకవర్గ వోపా నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

**తిమ్మాపూర్ నవంబర్ 11 ( ప్రజాజ్యోతి ):**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ వోపా కార్యవర్గ కమిటీ రెండు సంవత్సరాల కాలపరిమితికి గాను కరీంనగర్ జిల్లా వోపా సభ్యులైన బ్రహ్మశ్రీ గాలిపెల్లి బ్రహ్మానందం, బ్రహ్మశ్రీ సత్యం లింగన్నపేట్ వారి సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా చిలుముల వెంకటేశ్వర్లు,వైస్ ప్రెసిడెంట్ చిలుముల బాలనాగా చారి, ఉపాధయక్షలుగా పెద్దప్యాట రాజు, నారోజు రాజగోపాల చారి,ప్రధాన కార్యదర్శి కొండపర్తి మురళి, సహాయ కార్యదర్శులు గా దుర్శేటి అంజనాచారి వంగళ చక్రపాణి, ట్రెజరర్ బ్రహ్మశ్రీ చొప్పదండి విధ్యాసాగర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కనపర్త సూర్యప్రకాశ్, గౌరవాధ్యక్షులుగా సుగుర్తి జగదీశ్వర చారి, ముఖ్య సలహాదారులు రావుల సత్యనారాయణ,చిట్టిమల్ల నరేంద్ర చారి,ఏదులాపురం రఘోత్తమాచారి లను, కార్యవర్గ సభ్యులుగా రంగు రమేశ్, కొండపర్తి నరేంద్రచారిని ఎన్నుకోవడం జరిగింది.



# జమ్మికుంట లో ఈ నెల 17న లక్ష దీపోత్సవం

**జమ్మికుంట, నవంబర్11( ప్రజాజ్యోతి ):** కార్తీక మాసం సందర్భంగా జమ్మికుంట పట్టణంలో శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 17న లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమం కోసం ఆలయ ప్రాంగణంలో స్థల పరిశీలన చేసి ఏర్పాట్లు చేస్తున్నట్లు కన్వీనర్ బచ్చు శివకుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు తెలిపారు.లక్ష దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, పొన్నగంటి రవికుమార్, ముష్కే వీర రాజు, గందె రఘు ,పాకాల రవీందర్ రెడ్డి, యమసాని సురేష్, కొండ్ల పాపయ్య, కైలాస కోటి గణేష్, ఆరెల్లి శ్రీనివాస్, ఆకుల తిరుపతి పాల్గొన్నారు.



# రాచర్ల గుండారం విద్యార్థులకు నోటుబుక్కులు ,పెన్నులు వితరణ



ఎల్లారెడ్డిపేట నవంబర్ 11( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం యుపిఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 55 మందికి ఆ ఊరు బీట్ ఆఫీసర్ తిరుపతి విద్యార్థి విద్యార్థులకు పెన్నులు, నోట్బుక్లు, వితరణ చేశారు .వారిని ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు,పిల్లలతల్లిదండ్రులు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణాధి శ్రీనివాస్ ,అశ్విని ,పద్మ పాల్గొన్నారు.

# బాంబు, డాగ్ స్కాడ్‌లతో పోలీసులు తనిఖీలు



**జమ్మికుంట, నవంబర్11 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో బాంబు, డాగ్ స్కాడ్‌లతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ఢిల్లీ బాంబు పేలుళ్ళ దృష్ట్యా కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, కార్గో ట్రాన్స్పోర్ట్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్ కేంద్రాలను బాంబు, డాగ్ స్కాడ్‌లతో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎవరికైనా అనుమానం ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వేగవంతంగా ప్రభుత్వ భావనల నిర్మాణం

## నిర్మాణ పనులను సందర్శించిన భూదాతలు



**బుగ్గారం, నవంబర్11, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో,తహసిల్దార్ మరియు గ్రామ పంచాయతీ భావనల కోసం భూమినీ ఇచ్చిన భూ దాతలు గూడూరు రంగారావు కుటుంబసమేతంగా వచ్చి నిర్మాణం పనులను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గారం గ్రామ ప్రజలు స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానం చేసారు. వారి భూమి బుగ్గారం మండల అభివృద్ధి లో ఉపయోగ పడుతున్నందుకు మా కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్త పరుస్తున్నారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ సర్వీస్ పాయింట్ ను ప్రారంభించిన

## ఎంపీ ధర్మపురి అరవింద్

**జగిత్యాల టౌన్,నవంబర్ 11,ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన జిప్క్ ఆన్లైన్ సర్వీస్ పాయింట్ ను ప్రారంభించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు సీనియర్ నాయకులు మోరెపల్లి సత్యనారాయణ గారు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అటెండెన్స్ లేదని ఇంటర్నల్ రాయనీయకపోవడం సరైన పద్ధతి కాదు

**శాతవాహన యూనివర్సిటీలో లా విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి**

**యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ ఒంటెద్దు పోకడలు మానుకోవాలి**

**గజ్జెల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



**కరీంనగర్ టౌన్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి ):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ లో లా చదువుతున్న విద్యార్థులకు అటెండెన్స్ లేదని విద్యార్థులను ఇంటర్నల్ 50 మంది విద్యార్థులను రాయనివ్వకుండా బయట నిలబెట్టడాన్నీ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఖండిస్తుంది . కనీసం లా విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించలేని పరిస్థితిలో విసి ఉన్నాడు. వసతి లేకుండా ఏ విధంగా విద్యార్థులు రెగ్యులర్గా రావడానికి ఎలా అవకాశం ఉంటుంది. అడ్మిషన్ సందర్భంలో విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తామని చెప్పి ఇప్పుడు లేదని చెప్తున్న పరిస్థితి ఉంది. విద్యార్థులు అడుగుతే రిజిస్టర్ వచ్చి విద్యార్థుల పైనే వ్యక్తిగతంగా మాట్లాడుతున్న పరిస్థితి ఉంది హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. అటెండెన్స్ లేదని పేరుతో లోనికి రానివ్వకపోవడం సరైనది కాదు. బార్ కౌన్సిలింగ్ లో ఎలాంటి నిబంధనలు లేవు అయినా కానీ శాతవాహన యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్ తన వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుంటూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉంది. కావున లా విద్యార్థులకు యూనివర్సిటీలో హాస్టల్ వసతి కల్పించాలి అదేవిధంగా మొదటి ఇంటర్నల్ ఎగ్జామ్ ను రాయనివ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది..

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సంస్థ సేవా దృక్పథం

**- బాధిత కుటుంబానికి సకాలంలో భోజన పంపిణీ**

**వేములవాడ, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణం గాంధీనగర్ నివాసి ఆకుల దేవయ్య మరణించగా, అంత్యక్రియలఅనంతరం వారి కుటుంబ సభ్యులకు అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థసకాలంలో భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు తోట లహరికి బాధిత కుటుంబ పరిస్థితిని బుట్టం దేవరాజు, వొడ్యాల భవాని లు ఫోన్ లో వివరించారు. వెంటనే స్పందించిన



నిర్వాహకురాలు తోట లహరి ట్రస్టు ద్వారా సహకారం అందించింది.అనంతరం తోట లహరి మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే, వారికి సంబంధించిన వ్యక్తులు గానీ, స్థానికులు గానీ ట్రస్టు నెంబర్.8919376459 కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే, సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ

**-ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారు.**

**-ఈ కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం.**

**-విశ్వాసాలు, ధర్మాల పేరుతో చట్టాలను రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులు చేస్తామంటే సహించేది లేదు**




**జగిత్యాల టౌన్, నవంబర్ 11, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైనవ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని,కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని అని అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు.విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా శిక్షలు వేయారా అరెస్టులు చేయరా ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నవంబర్ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన ఆస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో డిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు, దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జిగ సతీష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు, బోనగిరి కిషన్, మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు శగారపు కాంతక ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోల్లి అనిల్, జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, నియోజకవర్గ కో ఇన్చార్జ్ పొండేటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల ఫోరమ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా మా లక్ష్యం**

**-ఎల్లవేళలా ప్రజా సేవలో మా సిబ్బంది**

**-నిజామాబాద్ సి.జి.ఆర్.ఎఫ్ - 2 చైర్ పర్సన్ ఎరుకల నారాయణ**




**బుగ్గారం, నవంబర్11, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారులు వారికున్న సమస్యల పరిష్కారానికైఫోరమ్ ను సద్వినియోగం చేసుకొని పిర్యాదులు చేయవచ్చునని విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక -2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. మంగళ వారం జగిత్యాల జిల్లా నేరేళ్ల సబ్ స్టేషన్ లో ఎ ఈ పూరెల్ల రాజశేఖర్ అధ్యక్షతనధర్మపురి సబ్ డివిజన్ పరిధి బుగ్గారం, ధర్మపురి, వెల్గటూర్,రాజారాంపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులతో సదస్సు ఏర్పాటు చేశారు. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరమ్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార ఫోరమ్ నిజామాబాద్ కేంద్రంగా ఎనిమిది జిల్లాలకు పని చేయడం జరుగుతోందన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, కోమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రతి విద్యుత్ వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కి పిర్యాదు చేయవచ్చునని వివరించారు. ప్రజలకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ఫోరమ్ పని చేయడం జరుగుతోందన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది కూడా నిరంతరాయంగా సేవలందించేందుకు ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటున్నారని వివరించారు.ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా ఒక ఫోన్ కాల్ ద్వారా పరిష్కరించుకునే మార్గం ఉందన్నారు. విద్యుత్ అధికారులు విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొత్త విద్యుత్ నియంత్రణ పరికరాల ఏర్పాటు, విద్యుత్ లైన్ ల ఏర్పాటు, నూతన కనెక్షన్ లు, వ్యవసాయ మోటార్ల కనెక్షన్ లు, ఇతరత్రా సేవలన్నీ ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పని ఆన్ లైన్ లో నమోదు అయిన తర్వాతనే ప్రక్రియ మొదలు అవుతుందన్నారు. రైతులు, విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు. మీ ప్రాంతంలో విద్యుత్ పరంగా ఎలాంటి సమస్య ఉన్నా మా దృష్టికి, మా అధికారుల దృష్టికి తేగానే అట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సదస్సుకు హాజరైన విద్యుత్ వినియోగ దారులను సమస్యలు అడిగి తెలుసు కొన్నారు. కొందరు సమస్యలపై పిర్యాదులు చేయగా వెంటనే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. వినియోగ దారుల్లో నెలకొని ఉన్న అనుమానాలను నివృత్తి పరిచారు. ముఖా ముఖి గా మాట్లాడి ఎలాంటి సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలియజేశారు.నేరేళ్ల సబ్ స్టేషన్ ఆవరణలో ఎ.ఈ. పూరెల్ల రాజ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు కు జగిత్యాల ఎస్.ఈ. బి.సుదర్శనం, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ ఎసావ తిరుపతి, ఫోరమ్ ఫోర్త్ మెంబర్ మర్రిపెల్లి రాజా గౌడ్, ఎ.డి.ఈ. సింధూర శర్మ, నేరేళ్ల, ధర్మపురి, వెల్గటూర్, రాజారాం పల్లి ఎ.ఈ.లు, సబ్ ఇంజనిర్స్,లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్ లు, జెఎల్ఎం లు, సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాల నుండి విద్యుత్ వినియోగ దారులు, రైతులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# ఉగ్రవాదులంతా ఏకమైన దేశాన్ని ఏమీచేయలేరు

**-టెర్రరిస్టులు ఎక్కడున్నా చీల్చిచెండాడుతాం-బాంబుపేల్చిన ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్11:** ప్రపంచంలో ఉన్న ఇస్లామిక్ ఉగ్రవాదులంతా ఏకమైనా దేశాన్ని ఏమీచేయలేరని భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పెజర్ల రాకేష్, వేల్పుల రమేష్ స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిపిన మారణహెూమానికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి వస్తున్న ఆధరణను తట్టుకోలేక టెర్రరిస్టులు పన్నినకుట్ర అని పేర్కొన్నారు. బాంబు పేలుడికి వినియోగించిన కారు కొనుగోలు మొదలు చివరిగా కొన్న వ్యక్తివరకు ఒకే వర్గానికి చెందిన వ్యక్తులు కావడం ఈ కుట్రను తేటతెల్లం చేస్తున్నదన్నారు. కొత్తగా ఢిల్లీలో ఏర్పడిన ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడం కొరకు ఉగ్రవాదులు ప్రజల ప్రాణాలను తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులెక్కడున్నా చీల్చిచెండాడే పనిని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని, టెర్రరిజం అనే పదం వినబడితే అదే చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. పేళుల్లలో మరణించిన కుటుంబాలకు వారు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ నిరసనలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు, తంగేడ రాజేశ్వరరావు, పోల్సని సంపత్ రావు, ఈర్ల శంకర్, వొళ్లే తిరుపతి, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, రాజం మహంతకృష్ణ, ఎర్రోల్లా శ్రీకాంత్, పురెళ్ల రాజేశం, ఉప్పు కిరణ్, ముంజ రాజేంద్రప్రసాద్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, బోలవేనా సురేందర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, సబ్బు మల్లయ్య, శివయ్య, కార్యదర్శులు పోగుల రాజు, శ్రీధర్, శిలారపు మహేష్, పడాల శ్రీనివాస్, మధుకరణ్, అంజి, వంశీ, కుమార్, లక్కీ, వినయ్, వంశీ, అజయ్, సిద్దు, రమేష్, అనుదీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో వాహనాల తనిఖీ చేసిన పోలీసులు



**ఇల్లందకుంట,నవంబర్11 ( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట లో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు విస్తృతంగా తనిఖీలు చేశారు.. ఎస్సై మాట్లాడుతూ ఢిల్లీలో బాంబు పేలుడు దృష్ట్యా కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ద్విచక్రవాహనాలను, కారులను చెక్ చేసి వారికి బ్రీత్ అనలైజర్ తో తనిఖీలు చేశారు. వాహనాలలో తరలించే బ్యాగులు తనిఖీలు నిర్వహించారు.

# పదవ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ చేయూత

**-12,292 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు**

**-బిజెపి సీనియర్ నాయకులు పవన్ రెడ్డి**



**ఇల్లందకుంట,నవంబర్11 ( ప్రజాజ్యోతి ):** కేంద్ర సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ తన జీతం డబ్బులను పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుకు కోసం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు చెక్కు ద్వారా అందజేసినట్లు, ఇల్లందకుంట మండల బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో చదువుతున్న 12,292మందికి విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు మంత్రి బండి సంజయ్ తమ జీతం డబ్బులను చెక్కు ద్వారా అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు, రాబోయే సంవత్సరంలో కూడా మోడీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి మట్ట పవన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ 11:** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి అల్లం శ్రీహర్షిణి కి పుస్తకాల కొరకు 15000/- రూపాయల పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. టి వెంకటేశ్వర్ రావు ఆర్థిక సహాయం అందజేశారు. బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని అల్లం శ్రీహర్షిణి గత సంవత్సరం నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రభుత్వ వైద్య కళాశాల, మంచిర్యాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరింది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబం అమ్మాయికి బుక్స్ కొనుగోలు చేయుట కొరకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి యొక్క చార్టర్ ప్రసిడెంట్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. టి వెంకటేశ్వర్ రావు ను సహాయం ఆర్థించగా వారు లయన్స్ భవన్ అప్పన్నపేట లో 15,000/- రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో రిజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక్, క్లబ్ ప్రసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రెటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ కళాషికం మహేందర్ రావుతోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనాలను. తనిఖీ చేసిన పోలీసులుఏ .ఎస్ .ఐ .నీలిమ



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. చిన్న రాతుపల్లి. గ్రామ క్రాస్ వద్ద. ఏ. ఎస్ .ఐ. నీలిమ ఆధ్వర్యంలో. మంగళవారం రోజున. పోలీసులు. ఆకస్మిక తనిఖీ చేశారు. లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.